

కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో మాధవరం కాంతారావు, డివిజన్ల అధ్యక్షులు

బండి సంజయ్‌ను కలిసిన బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గోపరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గురువారం కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాలుగు రోజులుగా గోవుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వారు బండి సంజయ్‌కు వివరించారు. గోవులను ఇబ్బంది పెడుతున్న తీరును ఆయన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన వారిపై చర్యలు తీసుకునేలా పోలీసులు, అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. గోసంరక్షణకు కృషి చేస్తున్న వారిని కేంద్ర మంత్రి సంజయ్ అభినందించారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్, నాయకులు నర్సింగ్‌రావు, రేషన్‌రాజు, లక్ష్మణ్, బ్రహ్మచారి, సాయికుమార్, శివకుమార్, దేవేందర్‌రావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు బయోడేటాను అందజేస్తున్న రాజు

నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి: రాజు

హైదర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కష్టకాలంలో కాంగ్రెస్‌కు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి 2009 నుంచి కృషి చేస్తున్న తనకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ఆ పార్టీ నాయకుడు చిరుమర్తి రాజు కోరారు. ఈ మేరకు గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి తన బయోడేటాను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, ఎన్ని ఒడిదుడుకులు, బెదిరింపులు వచ్చిన భయపడకుండా పార్టీ కోసం పనిచేశానని, తనకు అవకాశం కల్పిస్తే పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేస్తానని రాజు టీపీసీసీ అధ్యక్షుడిని కోరారు.



జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

యూజీడీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

● జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌తో కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావును గురువారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆరోఫేజ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌కు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, జేఎన్‌టీయూ నుంచి వచ్చే డ్రైనేజీ వల్ల కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ వాసులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువచ్చామని, యూజీడీ పనులకు అయ్యే ఖర్చును యూనివర్సిటీ నుంచి భరిస్తామని వారు హామీనిచ్చారని గుర్తు చేశారు. అనంతరం అంబేద్కర్ పార్కులో డ్రైనేజీ సమస్యను, పీవీ నరసింహారావు పార్కులో జరుగుతున్న చిల్డ్రన్స్ ప్లే పరికరాల పనులను కార్పొరేటర్ పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఏఈ శ్రీనివాస్‌కు కార్పొరేటర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోఫేజ్ అసోసియేషన్ సభ్యులు శ్రీరామ్, ప్రసాద్, జగదీష్, సోమేష్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.



ఫైళ్లను స్వాధీనం చేసుకుంటున్న
చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ

బొల్లారం మున్సిపాలిటీ ఫైళ్లు స్వాధీనం

చందానగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీలో బొల్లారం మున్సిపాలిటీని విలీనం చేయడంతో దానికి సంబంధించిన ఫైల్స్‌ను గురువారం చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ కమిషనర్ ఆదేశాలతో ఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని శశిరేఖ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశావాహుల్లో అవధుల్లేని ఆనందం!

● కూకట్‌పల్లి నియోజకవర్గంలో డివిజన్ల పెంపు కసరత్తు దాదాపు పూర్తి
● కార్పొరేటర్లుగా 16 మందికి అవకాశం?
● నియోజకవర్గంలో గ్రేటర్ ఎన్నికల హడావుడి షురూ





కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కార్పొరేటర్ కావాలనుకునే వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నగర శివారు కార్పొరేషన్లు, మున్సిపాలిటీలను గ్రేటర్‌లో విలీనం చేస్తూ తీసుకున్న నిర్ణయం ఈనెల 4నుంచే అమల్లోకి తెచ్చింది. ఇక అదే సమయంలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న 8 డివిజన్లను 16కు పెంచే కసరత్తు దాదాపు పూర్తయింది. దీంతో కార్పొరేటర్‌గా అరంగేట్రం చేయాలనుకుంటున్న వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. అధికారిక ప్రకటన ఎప్పుడు? రిజర్వేషన్లు ? డివిజన్ల సరిహద్దులు ఎలా? అంటూ తెలిసిన అధికారుల ద్వారా ఆరా తీస్తున్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఎక్కడ చూసినా గ్రేటర్ ఎన్నికల గురించే చర్చించుకోవడం కనిపించింది.

అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య పోటీ ఏది?

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఆ పార్టీకి కార్పొరేటర్ ఒక్కరూ లేరు. ఇక ప్రధాన ప్రతిపక్షం నుంచి ఏడుగురు ఉన్నా పార్టీ కోసం పనిచేస్తున్న వారు ఎందరు అనే ప్రశ్న తలెత్తుతోంది. ఆ రెండు పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణి నాయకులు పోటీకి సై అంటున్నా గెలిచే సత్తా లేదు. ఉన్న 8 కార్పొరేటర్లను గెలవడమే కష్టంగా ఉంటే.. అదనంగా మరో 8 కార్పొరేటర్ స్థానాలను పెంచడం అధికార, ప్రతిపక్ష పార్టీలకు పెద్ద సవాల్‌గా మారనుంది. ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు జరిగితే ఎలా ముందుకెళ్లాలోని నాయకులు తలలు పట్టుకుంటున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక, విజయం అనేది పూర్తిగా ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ పైనే ఉంది. స్వతహాగా అభ్యర్థిని చూసి విజయం అందించే పరిస్థితి లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూపి ఎన్నికల్లో ఓట్లు అడగడం తప్ప మరో అవకాశం లేదు. ఇక బీఆర్ఎస్‌లో ఎమ్మెల్యే కృష్ణారావు గతంలో చేసిన అభివృద్ధితోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేలోపు జంప్ జిలానీలు ఉంటారని చర్చ నడుస్తోంది. గెలుపు గుర్రాలను ఎంపిక చేయడం అంత ఈజీ కాదని ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చర్చించుకుంటున్నారు.

ముందుగానే అభ్యర్థిని నిర్ధారిస్తే బెటర్!

రాజకీయంగా ఎదగాలనే ఆకాంక్ష ఉన్న వారికి ఇది మంచి అవకాశం అని చెప్పొచ్చు కాంగ్రెస్, బీఆర్ఎస్, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలకు ఈ ఎన్నికలు బలపరీక్షగా మారనున్నాయి. ధనార్జన కోసం కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేద్దామనుకునే వారికి రాజకీయ పార్టీలు అవకాశం ఇస్తే సమాజంలో మార్పు కూడా వస్తుంది. చివరి నిమిషం వరకు ఎదురుచూడకుండా అన్ని పార్టీలు ఎవరికి సీటు ఇస్తున్నామనేది నిర్ధారిస్తే నిత్యం ప్రజల్లో ఉండేవారికి పట్టం కట్టడం ఖాయం. 2026 ఫిబ్రవరి 10వ తేదీ వరకు ప్రస్తుత పాలక మండలి ఉంటుంది. ఆ లోపు ఎప్పుడు ఎన్నికలు జరిగినా పోటీకి సిద్ధంగా ఉన్న వారే భవిష్యత్తులో రాజకీయంగా రాణిస్తారని చెప్పవచ్చు.



మధుసూదన్‌రెడ్డినగర్ మూల మలుపు వద్ద గుంత



మాణిక్యనగర్‌లోని దుర్గామాత మండపం వెనుక ఉన్న గుంత

అధ్వానంగా అంతర్గత రోడ్లు

ప్రమాదాల బారిన వాహనదారులు
మరమ్మతులు చేపట్టని అధికారులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మధుసూదన్‌రెడ్డినగర్, మాణిక్యనగర్, నవోదయనగర్, గణేష్‌నగర్‌ల్లోని అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు మధ్యలో గుంతలు చిన్నగా ఉన్నప్పటికీ వాహనదారులు వాటిని గమనించక వేగంగా వస్తూ అదుపుతప్పి పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. పాదచారులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని, గుంతలను పూడ్చాలని అధికారులను కోరినా స్పందించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు గుంతలకు మరమ్మతులు చేయించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

వీల్‌చైర్‌పై అవగాహనకు ఈ- స్వయం వినూత్న అప్లికేషన్

రాయదుర్గం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వెన్నెముక కండరాల క్షీణత కలిగిన వారు సహా అవసరార్థులకు వీల్‌చైర్ లభ్యతపై లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఈ-స్వయం పేరుతో ఓ వినూత్న అప్లికేషన్‌ను అభివృద్ధి చేస్తుంది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని హైటెక్‌సిటీలోని హోటల్ రెడ్‌ఫాక్స్‌లో ఈ-స్వయం డిజిటల్ యాక్సెసిబిలిటీ మ్యాప్ ప్రివ్యూ సాఫ్ట్‌లాంచ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించింది. కార్యక్రమంలో వర్చువల్‌గా హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్ చీఫ్ ఇంజనీర్ సాయపరెడ్డి, యూఎన్‌డీపీ డెవలప్‌మెంట్ గోల్స్ స్పెషలిస్ట్, సస్టైనబుల్ ట్రాన్స్‌పోర్ట్ మొబిలిటీ అలగప్పన్, టీఎస్ఐజీ మాజీ డైరెక్టర్, సన్‌లిట్‌పాత్ కన్సల్టింగ్ సీఈవో అర్చనసురేష్, రెయిన్‌బో ఆస్పత్రి పీడియాట్రిక్ ఆర్థోపెడిషియన్ డా.విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమ్యూనిటీ మ్యాపింగ్, వినియోగదారు డేటా, డిజిటల్ సాధనాల ద్వారా, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, సంరక్షకులకు వీల్‌చైర్ వినియోగంపై ఈ-స్వయం మార్గదర్శకత్వాన్ని అందిస్తుందన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గాజులరామారం: గాజులరామారం బతుకమ్మ బండలో ఆర్ఎన్‌సీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డివిజన్ నాయకులు తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, అడ్వకేట్ కమలాకర్, నాగభూషణం, శివ, భాస్కర్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ నిబంధనలను పాటించాలి

● కూకట్‌పల్లి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ నాగేందర్

కూకట్‌పల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాదారులందరూ ఎక్సైజ్‌శాఖ నిబంధనలు పాటించాల్సిందేనని కూకట్‌పల్లి ఎక్సైజ్ శాఖ ఎస్‌హెచ్‌ఓ నాగేందర్ సూచించారు. కూకట్‌పల్లి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాగేందర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కేపీహెచ్‌బీ, వివేకానందానగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీలు కూకట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోకి వస్తాయన్నారు. 2025-2027 కాల పరిమితికిగాను ప్రస్తుతం 19 మద్యం దుకాణాలు, 26 బార్లు నడుస్తున్నాయన్నారు. షైన్స్‌లో కాకుండా ఇతర చోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించిన, అక్రమ రవాణకు పాల్పడింది ఎంతటి వారైనా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ నాగేందర్ హెచ్చరించారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 31, వంకాయ 23, బెండకాయ 55, పచ్చిమిర్చి 45, బజ్జీమిర్చి 55, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 19, బీన్స్ 45, క్యారెట్ 50, గోబిపువ్వు 30, దొండకాయ 33, చిక్కుడు కాయ 35, గోరుచిక్కుడు 45, బీట్‌రూట్ 28, క్యాప్సికం 55, ఆలుగడ్డ 25, కీర 16, దోసకాయ 23, సొరకాయ 20, పొట్లకాయ 20, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 20, మామిడికాయ 15-20, అరటికాయ 8-10, చామగడ్డ 26, ముల్లంగి 6-8, చిలగడదుంప 40, గుమ్మడికాయ 40, నిమ్మకాయలు 12-16, మునగకాయలు 16-20, పచ్చిబఠాణి 80, బొప్పాయి 40, పుట్టగొడుగులు 45, ఎండుమిర్చి 200, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 180, పండుమిర్చి 80, ఉసిరి 60, కరివేపాకు 100, పర్వల్ రూ.65, పల్లికాయ 70, లోబా 40, ఆ కాకరకాయ 105. పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

నేడు గోపాల్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ డివిజన్ గోపాల్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావులు శంకుస్థాపన చేయనున్నారని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఉదయం 8 గంటలకు కాలనీ కమాన్ వద్ద రూ.80లక్షల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టనున్నారని వారు తెలిపారు. స్థానికులు, పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.



ఒల్లుబోయినపల్లిలో కార్పొరేటర్ నర్సింహయాదవ్ నివాసంలో మహాపడిపూజ



హైదర్‌నగర్ : అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న స్వాములు, భక్తులు

స్వామియే శరణం అయ్యప్ప

కూకట్‌పల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అయ్యప్ప నామస్మరణతో కూకట్‌పల్లి, బాలానగర్, హైదర్‌నగర్ డివిజన్లు మార్మోగాయి. ఓల్లుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ నివాసంలో గురువారం అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో పలువురు అయ్యప్ప స్వాములు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్‌లోని అంబికా కాలనీలో అయ్యప్ప మండల 36వ మహాపడిపూజ మహోత్సవాన్ని గురుస్వామి అల్లంశెట్టి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గురువారం కనుల పండువగా నిర్వహించారు. దక్షిణామూర్తి అయ్యప్ప సేవా సమితి భక్త మండలి సేవసమాజ్ ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. అనంతరం భక్తులకు అల్పాహారం అందించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

హైదర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామస్మరణలతో హైదర్‌నగర్ సెవెన్‌హిల్స్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయం మార్మోగింది. గురువారం ఆలయంలో కన్నెస్వాములతో మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్‌రావులు ముఖ్యఅతిథులుగా హాజరై మాలధారణ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 44 రోజులుగా అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం చేసి కన్నెస్వాములతో మహాపూడి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.



అంబికానగర్‌లో గురుస్వామి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మహాపడిపూజ

అనంతరం మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సంఖ్య ఆస్పత్రి ఎండీ శ్రీభరత్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగ విరమణ చేసిన రాజేశ్వరిని సన్మానిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగ విరమణ సహజం

● ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు

రాయదుర్గం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఉద్యోగికీ ఉద్యోగ విరమణ సహజమని, ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన మంచి పనులను ప్రజలు ఎప్పుడూ గుర్తించుకుంటారని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డా.రామేశ్వరరావు అన్నారు. ఎస్కీలో వివిధ హోదాల్లో 37ఏళ్లపాటు ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన డా.రాజేశ్వరిని గురువారం డైరెక్టర్ ఘనంగా సన్మానించారు. అనంతరం రామేశ్వరరావు మాట్లాడుతూ, మూడు మాస్టర్ డిగ్రీలతో పాటుగా జేఎన్‌టీయూహెచ్ నుంచి డాక్టరేట్ కలిగిన రాజేశ్వరి ఎస్కీ హెచ్ఆర్ మాన్యువల్ తయారీలో కృషి చేశారన్నారు. శేష జీవితం ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా డిపార్టుమెంట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

● బీజేపీ నేత రవికుమార్ యాదవ్
● శేరిలింగంపల్లిలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

గచ్చిబౌలి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్న ప్రజలకు చేసిందేమి లేదని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆరోపించారు. శేరిలింగంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి శేరిలింగంపల్లి నుంచి పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 66హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు ఎంత మేర అమలు చేశామన్నది ఆత్మపరిశీలన చేసుకోవాలని రవి అన్నారు. కాంగ్రెస్ ప్రజావంచక పాలనపై ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నేతలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం విజయోత్సవాలు, వారోత్సవాలు నిర్వహించడం ఎంతవరకు సమంజమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను అమ్మడం, అక్రమ వసూళ్లకు పాల్పడడం కాంగ్రెస్ పార్టీ అలవాటేనని రవి ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌గౌడ్, మాణిక్యరావు, వసంతయాదవ్, గోపాలరావు, అరవింద్, వేణుగోపాల్ రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్‌యాదవ్, సత్యనారాయణరెడ్డి, రమణయ్య, సామ్రాట్, వేణు, నాగులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీజేపీ నేత రవికుమార్ యాదవ్

ఘనంగా దత్త జయంతి వేడుకలు

ఖేల్‌కాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి పూజలు, చండీహోమాలు, సామూహిక వ్రతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో వైభవంగా జరిగాయి. బెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లోని సాయిబాబా ఆలయం, దత్తాత్రేయ ఆలయాల్లో గురుదత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరగగా కాలనీవాసులు పాల్గొన్నారు. సాయంత్రం విష్ణుసహస్ర నామపారాయణం, పల్లకీ సేవ, సంధ్యాహారతి తదితర పూజలు నిర్వహించారు. సుగంధపుష్పాలతో అలంకరించిన పుష్పవాహనంపై దత్తాత్రేయ పీఠాన్ని ఏర్పాటు చేసి మేళ తాళాలు, కోలాట నృత్యాల నడుమ కాలనీ పురవీధుల్లో ఊరేగించారు. ఎంఐజీలో గల రామాలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. సరస్వతీ అమ్మవారి ఆలయంలో అక్షరాభ్యాసం సందర్భంగా చిన్నారులు పలకలను చేతబట్టి ఓనమాలు దిద్దారు.

చందానగర్: చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం గురు దత్తాత్రేయ స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు వీరేశంశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబా ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



విశేష పుష్పాలంకరణలో సాయినాథుడు

రాయదుర్గం: దత్త జయంతిని పురస్కరించుకుని గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయి దత్త గణపతి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం పంచామృతాలతో అభిషేకం, అనఘాదేవి వ్రతం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.

గచ్చిబౌలి: దత్తజయంతిని పురస్కరించుకుని గచ్చిబౌలి నేతాజీ నగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్, నాయకులు అనిరుద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు గణపతి హోమం, అభిషేకాలు, రుద్రహోమం నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితులు రాఘవేంద్రశర్మ, రామచంద్రయాదవ్, స్వరూప, గోపాల్, భక్తులు పాల్గొన్నారు.



దత్త జయంతి వేడుకలో పాల్గొన్న భక్తులు



మధుసూదన్‌రెడ్డినగర్ మూల మలుపు వద్ద గుంత



మాణిక్యనగర్‌లోని దుర్గామాత మండపం వెనుక ఉన్న గుంత

అధ్వానంగా అంతర్గత రోడ్లు

- ప్రమాదాల బారిన వాహనదారులు
- మరమ్మతులు చేపట్టని అధికారులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మధుసూదన్‌రెడ్డినగర్, మాణిక్యనగర్, నవోదయనగర్, గణేష్‌నగర్‌ల్లోని అంతర్గత రోడ్లు గుంతలమయంగా మారడంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు మధ్యలో గుంతలు చిన్నగా ఉన్నప్పటికీ వాహనదారులు వాటిని గమనించక వేగంగా వస్తూ అదుపుతప్పి పడిపోతున్నారని స్థానికులు చెప్తున్నారు. పాదచారులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని, గుంతలను పూడ్చాలని అధికారులను కోరినా స్పందించడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు గుంతలకు మరమ్మతులు చేయించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.



నిన్న: రోడ్డు పక్కనున్న చెట్టు కొమ్మలు



నేడు: కొమ్మలను తొలగించిన దృశ్యం

చెట్టు కొమ్మల తొలగింపు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వాజ్‌పేయినగర్, సంజీవయ్యనగర్ సరిహద్దు రోడ్డులో భారీగా పెరిగిన చెట్టుకొమ్మలు విరిగిపోయి పడుతుండటంతో ప్రమాదం జరిగే అవకాశముందని స్థానికులు వాటి నరికివేయించారు. కొమ్మలను తొలగించాలని మున్సిపల్ సిబ్బందిని కోరితే ఎట్టించుకోవడంలేదని పలువురు తెలిపారు. ఈక్రమంలో ఈనెల 3వ తేదీన ఆంధ్రజ్యోతిలో 'కొమ్మలను నరికి రోడ్డుపై వేశారు' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి ఉప కమిషనర్ నర్సింహ స్పందించారు. స్వయంగా అక్కడికి వెళ్లి సిబ్బందితో చెట్ల కొమ్మలను తొలగించారు. సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఆంధ్రజ్యోతికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.



జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

యూజీడీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

- జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌తో కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావును గురువారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆరోఫేజ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌కు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, జేఎన్‌టీయూ నుంచి వచ్చే డ్రైనేజీ వల్ల కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ వాసులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువచ్చామని, యూజీడీ పనులకు అయ్యే ఖర్చును యూనివర్సిటీ నుంచి భరిస్తామని వారు హామీనిచ్చారని గుర్తు చేశారు. అనంతరం అంబేడ్కర్ పార్కులో డ్రైనేజీ సమస్యను, పీవీ నరసింహారావు పార్కులో జరుగుతున్న చిల్డ్రన్స్ ప్లే పరికరాల పనులను కార్పొరేటర్ పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఏఈ శ్రీనివాస్‌కు కార్పొరేటర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోఫేజ్ అసోసియేషన్ సభ్యులు శ్రీరామ్, ప్రసాద్, జగదీష్, సోమేష్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ నిబంధనలను పాటించాలి

- కూకట్‌పల్లి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ నాగేందర్

కూకట్‌పల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణదారులందరూ ఎక్సైజ్‌శాఖ నిబంధనలు పాటించాల్సిందేనని కూకట్‌పల్లి ఎక్సైజ్ శాఖ ఎస్‌హెచ్‌ఓ నాగేందర్ సూచించారు. కూకట్‌పల్లి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాగేందర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కేపీహెచ్‌పీ, వివేకానందానగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీలు కూకట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోకి వస్తాయన్నారు. 2025-2027 కాల పరిమితికిగాను ప్రస్తుతం 19 మద్యం దుకాణాలు, 26 బార్లు నడుస్తున్నాయన్నారు. వైన్స్‌లో కాకుండా ఇతర చోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించిన, అక్రమ రవాణకు పాల్పడింది ఎంతటి వారైనా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ నాగేందర్ హెచ్చరించారు.



గాజులరామారంలో మ్యాన్‌హోల్ నుంచి పొంగుతున్న మురుగు

మురుగు సమస్యలను అరికట్టాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యం కారణంగా మ్యాన్‌హోళ్లు పొంగి మురుగునీరు రోడ్లపై పారుతోంది. గాజులరామారం ప్రధాన రహదారిలోని సీఎంఆర్ స్కూల్ వెనుక రోడ్డులో మ్యాన్‌హోల్ లీకయి మురుగు రోడ్డుపై ప్రవహిస్తుండటంతో వాహనదారులు, పాదచారులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రోడ్డుపై వాహనాలు వేగంగా వెళ్తే మురుగు నీరు పాదచారులపై చిమ్ముతోంది. అధికారులు స్పందించి మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు పొంగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జీహెచ్ఎంసీ సర్కిళ్లుగా మున్సిపాలిటీలు

- విలీనం పూర్తితో బ్యానర్ల ఏర్పాటు
- రిజిస్టర్లను స్వాధీనం చేసుకున్న ప్రత్యేకాధికారులు

దుండిగల్, నిజాంపేట, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్‌ను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిజాంపేట సర్కిల్‌గా, దుండిగల్ మున్సిపాలిటీని గేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ దుండిగల్ సర్కిల్‌గా ప్రభుత్వం మార్చిన విషయం తెలిసిందే. దీంతో ఆయా కార్యాలయాల వద్ద గురువారం జీహెచ్ఎంసీ సర్కిళ్లుగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేశారు. గాజులరామారం డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి సర్కిల్ సిబ్బందితో కలిసి దుండిగల్ కార్యాలయానికి వెళ్లి బోర్డును ఏర్పాటు చేయించారు. అలాగే, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ ద్వారా అక్కడ ఉన్న అకౌంట్ రిజిస్టర్లు, చెక్కు బుక్స్, ఇతర రిజిస్టర్లను స్వాధీనం చేసుకున్నారు. నిజాంపేట కార్పొరేషన్ విషయానికి వస్తే కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ గంగాధర్ సిబ్బందితో రాత్రి 10 గంటల వెళ్లి పూర్తిస్థాయి రికార్డులను తెలిపించుకొని వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఇక నుంచి శివారు నిజాంపేట, దుండిగల్, కొంపల్లి మున్సిపాల్టీలు అన్నీ గ్రేటర్ పరిధిలోకి వస్తున్నాయి కాబట్టి దానికి తగిన విధంగా విధులు నిర్వహించాల్సి ఉంటుంది.



నిజాంపేట కార్యాలయానికి కార్పొరేషన్‌కు ఏర్పాటు చేసిన బోర్డు



దుండిగల్‌లో ఏర్పాటు చేసిన బ్యానర్ సర్కిల్ అనే బ్యానర్ బోర్డును ఏర్పాటు చేయించిన కమిషనర్ వెంకటేశ్వరనాయక్

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల పరిస్థితి ఏమిటి?

గ్రామ పంచాయతీ మొదలుకొని మున్సిపాలిటీ ఏర్పడిన తర్వాత కూడా ఆయా కార్యాలయాల్లో చాలీ చాలని వేతనాలతో అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారు. మున్సిపాలిటీ లను జీహెచ్ఎంసీలో కలిపిన నేపథ్యంలో వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో తమను ఉద్యోగాల్లో ఉంచుతారో తెలియక ఆందోళన చెందుతున్నారు.

కొంపల్లి సర్కిల్‌గా..

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపాలిటీల విలీన ప్రక్రియ పూర్తి కావడంతో కొంపల్లి మున్సిపాలిటీగా ఉన్న పేరును బుధవారం తొలగించారు. ఆ స్థానంలో కొంపల్లి సర్కిల్ కార్యాలయంగా బోర్డు ఏర్పాటు చేశారు. కొంపల్లి, దూలపల్లి గ్రామాలను కలిపి 2019 ఏప్రిల్ 20వ తేదీన కొంపల్లి మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. అప్పట్లో 70 వేల వరకు రెండు గ్రామాల్లో జనాభా ఉండేది. ప్రస్తుతం రెండు కలిపి సుమారు లక్షన్నర జనాభా ఉన్నట్లు సమాచారం.

నీరుగారిన ఆశలు..

ఈ నేపథ్యంలో గ్రేటర్‌లో విలీనం కావడంతో ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉన్న పదవీ ఆశలు నీరుగారిపోయాయి. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పదవులు చేపట్టిన మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ ప్రభుత్వం లేకున్నా 20 ఏళ్లుగా పార్టీని నమ్ముకొని, ఎంతో ఖర్చు చేసి రాజకీయంగా నిలదొక్కుకున్న నాయకులకు కూడా నిరాశే మిగిలింది. కొంపల్లి మున్సిపాలిటీ రెండు డివిజన్లు చేస్తారని నాయకుల్లో ఆశలుండేవి. అయితే, ఒకటే డివిజన్ చేయడంతో ఆ ఆశలు కూడా అడియాశలయ్యాయి. దీంతో సర్కిల్ పరిధిలో నాయకులను పలకరిస్తే జీహెచ్ఎంసీలో కలిపి వేయడంతో తమకు రాజకీయంగా ఎదిగే అవకాశం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రికార్డుల స్వాధీనం..

కొంపల్లి మున్సిపాలిటీని గ్రేటర్‌లో విలీనం చేసిన నేపథ్యంలో బుధవారం రాత్రి సంబంధిత రికార్డులను స్వాధీనం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ ఉప కమిషనర్ నర్సింహకు ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చారు. దీంతో ఆయన రాత్రి గంటల ప్రాంతంలో కొంపల్లి కార్యాలయానికి వచ్చి రికార్డులను, బ్యాంకు ఖాతాలను స్వాధీనం చేసుకున్నారు.



కొంపల్లి సర్కిల్‌గా ఏర్పాటు చేసిన బ్యానర్

క్రిస్మస్ సందడి షురూ

- అమ్మకానికి సిద్ధంగా డెకరేషన్ సామగ్రి
- ఇళ్లపై స్టార్స్ ఏర్పాటు చేస్తున్న క్రైస్తవులు



షాపూర్‌నగర్‌లోని ఓ షాపులో విక్రయిస్తున్న అలంకరణ వస్తువులు

షాపూర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు నెల ప్రారంభం కావడంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు కాలనీల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. ఇప్పటికే దుకాణదారులు క్రిస్మస్ డెకరేషన్ సామగ్రిని షాపుల ముందు అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. క్రిస్మస్ పండుగ నేపథ్యంలో క్రైస్తవులు ఇళ్లను అందంగా అలంకరించుకొని ఇంటిపై స్టార్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. డెకరేషన్ సామగ్రి, క్రిస్మస్ ట్రీలు, స్టార్లు, చమ్కీ తోరణాలు, క్యాండిల్స్ వంటివి కొనుగోలు చేస్తున్నారు. చర్చీల పాస్టర్లు ఉదయాన్నే ఇంటింటికీ తిరుగుతూ క్రిస్మస్ కరోల్స్ నిర్వహిస్తూ పండుగ ప్రాముఖ్యతను వివరిస్తున్నారు.



రాజేశ్వరిని సన్మానిస్తున్న ఉద్యోగులు

ఉద్యోగ విరమణ సహజం

- ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు

రాయదుర్గం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఉద్యోగికీ రిటైర్మెంట్ సహజమని, ఉద్యోగంలో ఉన్నప్పుడు చేసిన మంచి పనులను ప్రజలు ఎప్పుడూ గుర్తించుకుంటారని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డా.రామేశ్వరరావు అన్నారు. ఎస్కీలో వివిధ హోదాల్లో 37ఏళ్ల పాటు ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన డా.రాజేశ్వరిని గురువారం డైరెక్టర్ ఘనంగా సన్మానించారు. అనంతరం రామేశ్వరరావు మాట్లాడుతూ, మూడు మాస్టర్ డిగ్రీలతో పాటుగా జేఎన్‌టీయూహెచ్ నుంచి డాక్టరేట్ కలిగిన రాజేశ్వరి ఎస్కీ హెచ్‌ఆర్ మాన్యువల్ తయారీలో కృషి చేశారన్నారు. శేష జీవితం ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా డిపార్టుమెంట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శివాలయనగర్ శ్మశానవాటిక ఆవరణలో పేరుకుపోయిన చెత్త

పర్యవేక్షణ లేక అధ్వానంగా శ్మశానవాటిక

- పేరుకుపోయిన చెత్తాచెదారం
- పారుతున్న డ్రైనేజీ

షాపూర్‌నగర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): సూరారం డివిజన్ శివాలయనగర్ శ్మశానవాటికన సుమారు కోటి రూపాయలు వెచ్చించి మోడల్ గ్రేవ్‌యార్డుగా అభివృద్ధి పరిచారు. పర్యవేక్షణను మరువడంతో నేడు చెత్త, మురుగునీరు, చేసిన పనులు దాదాపు శిథిలావస్థకు చేరాయి. అభివృద్ధి పనులను కాంట్రాక్టర్ సగంలోనే వదిలేయడంతో శ్మశానవాటిక మళ్లీ మొదటి దశకు చేరుకుంది. కాంట్రాక్టర్ పనులు సగంలోనే వదిలేయడం, అధికారుల నిర్లక్ష్యంతో పేరుకుపోయిన చెత్తాచెదారం, పొంగుతున్న డ్రైనేజీ వంటి సమస్యల కారణంగా అంత్యక్రియల కోసం వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా శ్మశానవాటికను ఎప్పటికపుడు పర్యవేక్షిస్తూ సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



సీఐ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలి

నిజాంపేటట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట సర్కిల్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లోని రోడ్లపై భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని బాచుపల్లి మండల సీపీఐ కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ కాలనీలో భారీ వాహనాలు తిరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భారీ వాహనాలు రాకుండా కమాన్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని సీఐని కోరారు. ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2లో కొంత కాలంగా చుట్టు పక్కల ఉన్న కాలనీ నాయకులు తమ వాహనాల రాకపోకలకు కాలనీ రోడ్లు ఇరుకుగా ఉన్నాయని, చిన్న చిన్న ఆక్రమణలను తొలగించాలని కోర్టుకు వెళ్లి, ఆ తర్వాత అధికారుల ద్వారా కూల్చివేయిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వాటిని అధికమించాలంటే ఈ కాలనీ మీదుగా భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ నాయకులు ఆశి యాదయ్య, పొన్నగంటి దస్తగిరి ఉన్నారు.

ఉచిత వైద్య శిబిరం



గాజులరామారం బతుకమ్మ బండలో ఆర్ఎన్‌సీ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలు రకాల వైద్య పరీక్షలను నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు తెలంగాణ సాయి, చెట్ల వెంకటేష్, అడ్వకేట్ కమలాకర్, నాగభూషణం, శివ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. -(గాజులరామారం, ఆంధ్రజ్యోతి)

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన మరో బస్సు

- ఓ బస్సు వెనుక అద్దం ధ్వంసం

కుత్బుల్లాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ బస్సు మరో బస్సును ఢీకొట్టడంతో ముందు వెళ్తున్న బస్సు అద్దం ధ్వంసమయింది. గురువారం మధ్యాహ్నం 12.30 గంటలకు అఫ్జల్‌గంజ్ డిపోకు చెందిన బస్సు గండిమైసమ్మ నుంచి అఫ్జల్‌గంజ్‌వైపు వెళ్తోంది. అదే సమయంలో మెదక్ డిపోకు చెందిన బస్సు హైదరాబాద్ వస్తోంది. చింతల్ హ్యాపీ చిల్డ్రన్స్ ఆస్పత్రి వద్ద ముందు వెళ్తున్న అఫ్జల్‌గంజ్ డిపో బస్సును మెదక్ నుంచి వస్తున్న బస్సు ఢీకొట్టడంతో అఫ్జల్‌గంజ్ డిపో బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయి. డీసీఎం డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడం వల్ల బస్సులు ఢీకొట్టుకున్నాయని డ్రైవర్లు తెలిపారు.



ప్రమాదంలో ధ్వంసమైన ఓ బస్సు అద్దాలు

ఓయూపై గత పాలకుల నిర్లక్ష్యం

- సీఎం పర్యటనతో మారనున్న ఓయూ దశ, దిశ
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా యూనివర్సిటీని గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో ఓయూ దశ, దిశ మారనుందన్నారు. డిసెంబరు 7న సీఎం ఓయూ పర్యటనను స్వాగతిస్తూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శతాబ్దం పూర్తి చేసుకున్న ఓయూను ప్రక్షాళన చేసి, నిధులు, నియామకాలతో ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం తో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని తెలిపారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, నూతన విద్యావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం పర్యటనకు ఓయూ విద్యార్థులు, అధ్యాపకులు స్వాగతం పలకడం సానుకూల పరిణామమని దయాకర్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ ఓయూ నేత మేడ శ్రీనివాస్, బట్టపోతుల మోహన్‌రావు, నిరుద్యోగ నేత ఈశ్వర్ నాయక్, మిత్ర, ఈశ్వర్, శ్రీధర్ రెడ్డి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్ నిర్మించారు.. నల్లా కనెక్షన్ మరిచారు!

- తాగునీటి కోసం అల్లాడుతున్న డి పోచంపల్లి 'డబుల్' ఇళ్లవాసులు

దుండిగల్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మ ప్రాంతంలోని డి పోచంపల్లి గ్రామ పరిధిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ వాసులకు తాగడానికి మంజీరా నీళ్లు లేక బోరు నీటిపై ఆధారపడుతున్నామని, ఈ విషయమై మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా, వినతి పత్రాలు సమర్పించినా ఎవ్వరూ కనికరించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మించారు, కానీ, దానికి నల్లా కనెక్షన్ ఇవ్వలేదు. కనెక్షన్ ఇచ్చి అందులోని నీటిని వదిలితే తమకు నీరు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుందని, కానీ, అధికారులు ఆ దిశగా కనీస చర్యలు తీసుకోవడం లేదని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- తమ డబుల్ బెడ్‌రూమ్ నివాసాల్లో 15 బ్లాకులు ఉండగా, 14 బ్లాకులకు మంజీర కనెక్షన్ లేదని, దీంతో విధి లేని పరిస్థితిలో బోరు నీటినే వడపోసుకొని తాగాల్సి వస్తోందని వాపోతున్నారు. ఇంటింటికీ రూ. 2400 పన్ను వసూళ్లు చేసున్న అధికారులు ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో మాత్రం కనీస శ్రద్ధ చూపడం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు.
- ఈ కాలనీలో రాత్రి పూట పెట్రోలింగ్ చేయడం లేదని, సీసీ కెమెరాలు కూడా లేకపోవడం వల్ల చుట్టూ చిట్టడవిగా ఉండి భయం భయంగా జీవిస్తున్నామని , చెత్త సేకరణ కోసం మా కాలనీ వాసులు అందరం కలిసి రూ. 21 వేలు చెల్లిస్తూ, చెత్తను సేకరించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. చెత్త తరలించడానికి కనీసం వసతి కూడా కల్పించడం లేదన్నారు. కాలనీ చుట్టూ కాంపౌండ్ వాల్ లేదు. సాయంత్రం 6 దాటిదంటే భయం, భయంగా జీవిస్తున్నామని కాలనీవాసులు చెప్పారు.



డీపోచంపల్లిలో డబుల్ బెడ్‌రూమ్ నివాసాలు

మంజీరా నీరు కావాలి



డబుల్ బెడ్‌రూమ్ నివాసాలకు మంజీరా నీటి సదుపాయం లేకపోవడంతో నరకం చవి చూస్తున్నాం. పూర్తిగా బోర్ నీటిపైనే ఆధారపడి జీవిస్తున్నాం. ఈ విషయమై ఏడాది కాలంగా కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదు. మా ఇళ్ల ముందు ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ కూడా ప్రమాదంగా ఉంది. కనీసం అధికారులు మా సమస్యలపై దృష్టి సారించాలని కోరుతున్నాం.

- డబుల్ బెడ్‌రూమ్స్‌లోని మహిళలు

కనీస సౌకర్యాలు లేవు

మాకు కేటాయించిన డబుల్ బెడ్‌రూమ్ నివాసాల్లో కనీస సౌకర్యాలు లేవు. అధికారులకు, ప్రజాప్రతినిదులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే లేడు. ముఖ్యంగా కాలనీకి వచ్చే గేటు ముందు సీసీ కెమెరాలు కూడా లేవు. చుట్టూ కాంపౌండ్ వాల్ కూడా లేక పోవడంతో కాలనీ వాసులంతా భయం భయంగా కాలం గడుపుతున్నాం. ఈ విషయంలో అధికారులు స్పందించి, మా సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాం.

-అసోసియేషన్ సభ్యులు



నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలి: రాజు



టీపీసీసీ అధ్యక్షుడికి బయోడేటాను అందజేస్తున్న రాజు

హైదర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కష్టకాలంలో కాంగ్రెస్‌కు అండగా ఉంటూ పార్టీ బలోపేతానికి 2009 నుంచి కృషి చేస్తున్న తనకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని ఆ పార్టీ నాయకుడు చిరుమర్తి రాజు కోరారు. ఈ మేరకు గురువారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి తన బయోడేటాను అందజేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, ఎన్ని ఒడిదుడుకులు, బెదిరింపులు వచ్చిన భయపడకుండా పార్టీ కోసం పని చేశానని, తనకు అవకాశం కల్పిస్తే పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పని చేస్తానని రాజు టీపీసీసీ అధ్యక్షుడిని కోరారు.



కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో కాంతారావు, డివిజన్ల అధ్యక్షులు

బండి సంజయ్‌ను కలిసిన బీజేపీ నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): గోపరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు గురువారం కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాలుగు రోజులుగా గోవుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను వారు బండి సంజయ్‌కు వివరించారు. గోవులను ఇబ్బంది పెడుతున్న తీరును ఆయన దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఆయన వారిపై చర్యలు తీసుకునేలా పోలీసులు, అధికారులపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. గోసంరక్షణకు కృషి చేస్తున్న వారిని కేంద్ర మంత్రి సంజయ్ అభినందించారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షుడు వంశీరెడ్డి, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు వినోద్‌కుమార్‌గౌడ్, నాయకులు నర్సింగ్‌రావు, రేషన్‌రాజు, లక్ష్మణ్, బ్రహ్మాచారి, సాయికుమార్, శివకుమార్, దేవేందర్‌రావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



బొల్లారం ఫైళ్లను స్వాధీనం చేసుకుంటున్న చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ

బొల్లారం మున్సిపాలిటీ ఫైళ్లు స్వాధీనం

చందానగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీలో బొల్లారం మున్సిపాలిటిని విలీనం చేయడంతో దానికి సంబంధించిన ఫైల్స్‌ను గురువారం చందానగర్ సర్కిల్ ఉపకమిషనర్ శశిరేఖ స్వాధీనం చేసుకున్నారు. గ్రేటర్ కమిషనర్ ఆదేశాలతో ఫైల్స్‌ను స్వాధీనం చేసుకున్నామని శశిరేఖ తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పదవీ విరమణ చేసిన రాజేశ్వరిని సన్మానిస్తున్న ఉద్యోగులు

ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

● ఎస్కీ డైరెక్టర్ రామేశ్వరరావు

రాయదుర్గం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ సహజమని, పదవిలో ఉన్నప్పుడు చేసిన మంచి పనులను ప్రజలు ఎప్పుడూ గుర్తించుకుంటారని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డా.రామేశ్వరరావు అన్నారు. ఎస్కీలో వివిధ హోదాల్లో 37ఏళ్లపాటు ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన డా.రాజేశ్వరిని గురువారం డైరెక్టర్ ఘనంగా సన్మానించారు. అనంతరం రామేశ్వరరావు మాట్లాడుతూ, మూడు మాస్టర్ డిగ్రీలతో పాటుగా జేఎన్‌టీయూహెచ్ నుంచి డాక్టరేట్ కలిగిన రాజేశ్వరి ఎస్కీ హెచ్‌ఆర్ మాన్యువల్ తయారీలో కృషి చేశారన్నారు. శేష జీవితం ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆయా డిపార్టుమెంట్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ నిబంధనలను పాటించాలి

● కూకట్‌పల్లి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓ నాగేందర్

కూకట్‌పల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మద్యం దుకాణాదారులందరూ ఎక్సైజ్‌శాఖ నిబంధనలు పాటించాల్సిందేనని కూకట్‌పల్లి ఎక్సైజ్ శాఖ ఎస్‌హెచ్‌ఓ నాగేందర్ సూచించారు. కూకట్‌పల్లి ఎక్సైజ్ ఎస్‌హెచ్‌ఓగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాగేందర్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ, కేపీహెచ్‌పీ, వివేకానందానగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీలు కూకట్‌పల్లి ఎక్సైజ్ పరిధిలోకి వస్తాయన్నారు. 2025-2027 కాల పరిమితికిగాను ప్రస్తుతం 19 మద్యం దుకాణాలు, 26 బార్లు నడుస్తున్నాయన్నరు. వైన్స్‌లో కాకుండా ఇతర చోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలిస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి విక్రయించిన, అక్రమ రవాణకు పాల్పడింది ఎంతటి వారైనా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్‌హెచ్‌ఓ నాగేందర్ హెచ్చరించారు.



హైదర్‌నగర్ : అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొన్న స్వాములు, భక్తులు



మహాపడిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనిల్‌కుమార్, అయ్యప్ప స్వాములు



ఓల్డుబోయినపల్లిలో కార్పొరేటర్ నర్సింహయాదవ్ నివాసంలో మహాపడిపూజ



అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న భక్తులు

స్వామియే శరణమయ్యప్ప

అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన ఆలయాలు.. పాల్గొన్న స్వాములు, భక్తులు

స్వామి అయ్యప్ప.. శరణం అయ్యప్ప.. మణికంఠ మందారం.. గురుస్వాములు అంటూ అయ్యప్ప స్వామిని కొలుస్తూ హైదర్‌నగర్, చందానగర్, గచ్చిబౌలి, బాలానగర్, కూకట్‌పల్లి డివిజన్లలో మహాపడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. పడిపూజ కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

హైదర్‌నగర్/ చందానగర్/ గచ్చిబౌలి/ కూకట్‌పల్లి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి)

దైవచింతన అలవరచుకోవాలి : కార్పొరేటర్లు

హైదర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవరచుకోవాలని కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావులు అన్నారు. హైదర్‌నగర్ సెవెన్‌హిల్స్‌లోని వేంకటేశ్వర స్వామి ఆలయం అయ్యప్ప నామస్మరణతో మార్మోగింది. గురువారం ఆలయంలో కన్నెస్వాములతో మహాపడిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాస్‌రావులు ముఖ్యఅతిథులుగా హాజరై మాలధారణ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 44 రోజులుగా అయ్యప్పస్వామి భక్తులకు అన్నదానం చేసి కన్నెస్వాములతో మహాపూడి కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మాలధారణ భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సంఖ్య ఆస్పత్రి ఎండీ శ్రీభరత్, అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

చందానగర్: చందానగర్ డివిజన్ కేఎస్‌ఆర్ ఎన్‌క్లేవ్‌లోని అయ్యప్ప ఆలయంలో స్వామి వారిని ప్రతిష్ఠించి 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాభిషేకం, అర్చనలు, హోమం, పుష్పాలంకరణ తదితర పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం స్వామి వారిని పురవీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో ప్రసాద్‌గురుస్వామి, అలయ కమిటీ సభ్యులు, భక్తులు, అర్చకులు కమలాకర్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

గచ్చిబౌలి: కొండాపూర్‌లో దాసరి నరేష్‌స్వామి ఆధ్వర్యంలో మహాపడిపూజ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలాధరణ భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అయ్యప్పస్వామి

కూకట్‌పల్లి: ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ నివాసంలో గురువారం అయ్యప్ప మహాపడి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. గురుస్వాముల ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో పలువురు అయ్యప్ప స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్‌లోని అంబికా కాలనీలో అయ్యప్ప మండల 36వ మహాపడి పూజ మహోత్సవాన్ని గురుస్వామి అల్లంశెట్టి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గురువారం కనుల పండువగా నిర్వహించారు. దక్షిణామూర్తి అయ్యప్ప సేవా సమితి భక్త మండలి సేవసమాజ్ ఆధ్వర్యంలో కేరళ సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. అనంతర భక్తులకు అల్పాహారం అందించారు.

మోసపూరిత హామీలతో అధికారంలోకి కాంగ్రెస్

● బీజేపీ నేత రవికుమార్ యాదవ్

● శేరిలింగంపల్లిలో పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం



మాట్లాడుతున్న బీజేపీ నేత రవికుమార్ యాదవ్

గచ్చిబౌలి, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లవుతున్న ప్రజలకు చేసిందేమి లేదని బీజేపీ శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆరోపించారు. శేరిలింగంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో నగరంలో ఈ నెల 7న నిర్వహించే మహాధర్నా కార్యక్రమానికి శేరిలింగంపల్లి నుంచి పార్టీ నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 66హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా ఆరు గ్యారంటీలు ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలు ఎంత మేర అమలు చేశామన్నది ఆత్మపరిశీలన చేసుకోవాలని రవి అన్నారు. కాంగ్రెస్ ప్రజావంచక పాలనపై ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహాధర్నా కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శేరిలింగంపల్లి నియోజకవర్గ నేతలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం విజయోత్సవాలు, వారోత్సవాలు నిర్వహించడం ఎంతవరకు సమంజమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ భూములను అమ్మడం, అక్రమ వసూళ్లకు పాల్పడడం కాంగ్రెస్ పార్టీ అలవాటేనని రవి ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌గౌడ్, మాణిక్యరావు, వసంతయాదవ్, గోపాలరావు, అరవింద్, వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్‌యాదవ్, సత్యనారాయణరెడ్డి, రమణయ్య, సామ్రాట్, వేణు, నాగులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించాలి

● తెలంగాణ ఉద్యమకారుడు పిడమర్తి రవి



నినాదాలు చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించినట్టుగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుడు పిడమర్తి రవి డిమాండ్ చేశారు. గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో ఎండీ రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ప్రభుత్వం అమలు చేయాల్సిన హామీలపై ఉద్యమకారులు గళమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డి ఓయూ రాకను స్వాగతించారు. ఉద్యమంలో గాయపడి, అనారోగ్యంతో ఉన్న వారిని ప్రభుత్వం ఆదుకోవాలని, పింఛన్, హెల్త్ కార్డు, గుర్తింపు కార్డు వెంటనే ఇవ్వాలని కోరారు. శుక్రవారం ప్రభుత్వ ప్రధాన సలహాదారుని కలిసి వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యమకారులు కేతూరి వెంకటేష్, సాంబశివ గౌడ్, నిజ్జన రమేష్ ముదిరాజ్, నెహ్రూ నాయక్, ధాత్రిక స్వప్న, అల్లుడు జగన్, బోరెల్లి సురేష్, రాస వెంకట్ ముదిరాజ్, నరసింహారావు, బొమ్మరి స్టాలిన్, గడ్డం శ్రీరామ్ పాల్గొన్నారు.

సీఎం పర్యటనతో మారనున్న ఓయూ దశ, దిశ

● టీపీసీసీ జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో ఓయూ దశ, దిశ మారనుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీని గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. డిసెంబరు 7న సీఎం ఓయూ పర్యటనను స్వాగతిస్తూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శతాబ్దం పూర్తి చేసుకున్న ఓయూను ప్రక్షాళన చేసి, నిధులు, నియామకాలతో ప్రపంచానికి ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న సంకల్పం తో సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని తెలిపారు. పీజీ, పీహెచ్‌డీ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, నూతన విద్యావకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సీఎం పర్యటనకు ఓయూ విద్యార్థులు, అధ్యాపకులు స్వాగతం పలకడం సానుకూల పరిణామమని దయాకర్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ ఓయూ నేత మేడ శ్రీనివాస్, బట్టపోతుల మోహన్‌రావు, నిరుద్యోగ నేత ఈశ్వర్ నాయక్, మిత్ర, ఈశ్వర్, శ్రీధర్ రెడ్డి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వాహనాల రాకపోకలు నిషేధించాలి

నిజాంపేట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట సర్కిల్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2 లోని రోడ్లపై భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు గురువారం మియాపూర్ ట్రాఫిక్ సీఐ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కాలనీలో భారీ వాహనాలు తిరగడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, భారీ వాహనాలు రాకుండా కమాన్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని సీఐని వారు కోరారు. ఈ కాలనీ మీదుగా భారీ వాహనాల రాకపోకలను నిషేధించాలని వారు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ నాయకులు యాదయ్య, పొన్నగంటి దస్తగిరి తదితరులు ఉన్నారు.

వీల్‌చైర్‌పై అవగాహనకు ఈ- స్వయం వినూత్న అప్లికేషన్

రాయదుర్గం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): వెన్నెముక కండరాల క్షీణత కలిగిన వారు సహా అవసరార్థులకు వీల్‌చైర్ లభ్యతపై లాభాపేక్ష లేని స్వచ్ఛంద సంస్థ క్యూర్ ఎస్ఎంఏ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఈ-స్వయం పేరుతో ఓ వినూత్న అప్లికేషన్‌ను అభివృద్ధి చేస్తుంది. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని హైటెక్‌సిటీలోని హోటల్ రెడ్‌ఫాక్స్‌లో ఈ-స్వయం డిజిటల్ యాక్సెసిబిలిటీ మ్యాప్ ప్రివ్యూ సాఫ్ట్‌లాంచ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించింది. కార్యక్రమంలో వర్చువల్‌గా హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ చీఫ్ ఇంజనీర్ సాయపరెడ్డి, యూఎన్‌డీపీ డెవలప్‌మెంట్ గోల్స్ స్పెషలిస్ట్, సస్టైనబుల్ ట్రాన్స్‌పోర్ట్ మొబిలిటీ అలగప్పన్, టీఎస్ఐజీ మాజీ డైరెక్టర్, సన్‌లిట్‌పాత్ కన్సల్టింగ్ సీఈవో అర్చనసురేష్, రెయిన్‌బో ఆస్పత్రి పీడియాట్రిక్ అర్థోపెడిషియన్ డా.విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కమ్యూనిటీ మ్యాపింగ్, వినియోగదారు డేటా, డిజిటల్ సాధనాల ద్వారా, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, సంరక్షకులకు వీల్‌చైర్ వినియోగంపై ఈ-స్వయం మార్గదర్శకత్వాన్ని అందిస్తుందన్నారు.



కొండాపూర్ డివిజన్ నాయకులతో మాట్లాడుతున్న సాయిబాబా

సాయిబాబాను కలిసిన కొండాపూర్ నాయకులు

రాయదుర్గం, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను గురువారం కొండాపూర్ డివిజన్‌కు చెందిన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై సాయిబాబాతో వారు చర్చించారు. ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సాయిబాబా వారికి సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అల్లావుద్దీన్‌పటేల్, సంతోష్‌కుమార్, లక్ష్మణ్, చారి, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

యూజీడీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

● జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌తో కార్పొరేటర్ శ్రీనివాసరావు



జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావును గురువారం కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆరోఫేజ్ అసోసియేషన్ సభ్యులతో కలిసి జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌కు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ, జేఎన్‌టీయూ నుంచి వచ్చే డ్రైనేజీ వల్ల కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ వాసులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువచ్చామని, యూజీడీ పనులకు అయ్యే ఖర్చును యూనివర్సిటీ నుంచి భరిస్తామని వారు హామీనిచ్చారని గుర్తు చేశారు. అనంతరం అంబేడ్కర్ పార్కులో డ్రైనేజీ సమస్యను, పీవీ నరసింహారావు పార్కులో జరుగుతున్న చిల్డ్రన్స్ ప్లే పరికరాల పనులను కార్పొరేటర్ పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని ఏఈ శ్రీనివాస్‌కు కార్పొరేటర్‌కు సూచించారు.

ఘనంగా దత్త జయంతి వేడుకలు



సాయిబాబా ప్రత్యేక పూజలో పాల్గొన్న కార్పొరేటర్ నాగేందర్ యాదవ్



దత్త జయంతి వేడుకలో పాల్గొన్న భక్తులు



విశేష పుష్పాలంకరణలో సాయినాథుడు

ఖేల్‌కాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): పౌర్ణమి పూజలు, చండీహోమాలు, సామూహిక వ్రతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో వైభవంగా జరిగాయి. బెల్ టౌన్‌షిప్, ఎంఐజీ కాలనీల్లోని సాయిబాబా ఆలయం, దత్తాత్రేయ ఆలయాల్లో గురుదత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన జరగగా కాలనీవాసులు పాల్గొన్నారు. సాయంత్రం విష్ణుసహస్ర నామ పారాయణం, పల్లకీసేవ, సంధ్యాహారతి తదితర పూజలు నిర్వహించారు. సుగంధపుష్పాలతో అలంకరించిన పుష్ప వాహనంపై దత్తాత్రేయ పీఠాన్ని ఏర్పాటు చేసి మేళ తాళాలు, కోలాట నృత్యాల నడుమ కాలనీ పురవీధుల్లో ఊరేగించారు. ఎంఐజీలో గల రామాలయంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. సరస్వతీ అమ్మవారి ఆలయంలో అక్షరాభ్యాసం సందర్భంగా చిన్నారులు పలకలను చేతబట్టి ఓనమాలు దిద్దారు.

చందానగర్: చందానగర్ డివిజన్ అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం గురు దతాత్రేయ స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు వీరేశంశర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: దత్త జయంతిని పురస్కరించుకుని గచ్చిబౌలి టెలికాంనగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం పంచామృతాలతో అభిషేకం, అనఘాదేవి వ్రతం, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.

గచ్చిబౌలి: దత్తజయంతిని పురస్కరించుకుని గచ్చిబౌలి నేతాజీనగర్‌లోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్‌యాదవ్, నాయకులు అనిరుద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారులు గణపతి హోమం, అభిషేకాలు, రుద్రహోమం నిర్వహించారు. కార్యక్రమంలో వేదపండితులు రాఘవేంద్రశర్మ, రామచంద్రయాదవ్, స్వరూప, గోపాల్, భక్తులు పాల్గొన్నారు.